జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 26 , ఏప్రిల్, 2025
www.prajajyothinews.com

## మార్నింగ్ వాక్ లో భాగంగా సమస్యలపై పర్యటించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి






# కొనలేం.. కట్టలేం..!

- -దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న సిమెంట్
- -ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ధరల సెగ
- -పెరిగిన ఇనుము, ఇసుక, ఐరన్ ధరలు
- -సామాన్యులకు భారంగా మారిన వైనం
- -ఆందోళనలో లబ్ధిదారులు
- -ప్రభుత్వం చొరవ చూపాలని వేడుకోలు

నిడమనూరు,మే25(ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులు ఓ పక్క సంతోషంగా ఉన్నా.. మరో పక్క పెరిగిన ధరలతో ఆందోళన చెందుతున్నారు. సిమెంట్, ఇసుక, ఐరన్ ధరలు అమాంతం పెరగడంతో సామాన్యులపై అదనపు భారం పడుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నియోజకవర్గాలకు ఇళ్లు మంజూరు చేయగా.. ఇంటి నిర్మాణాలు ప్రారంభించేందుకు పనులు చేపట్టారు. అయితే ధరలు వింటేనే ఇల్లు కట్టాలా.. వద్దా అనే సందిగ్ధం లో కొట్టుమిట్టాడుతున్నారు. ఒక్క నెలలోనే సిమెం ట్ కు దాదాపు రూ. 70 నుంచి రూ. 80 వరకు పెరగడం గమనార్హం.

## కోదాడ మార్కెట్ సర్వతోముఖ అభివృద్ధికి కృషి

- -మార్కెట్ అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తా
- -పశువుల సంతకు ప్రత్యేక స్థలం కేటాయిస్తా
- -మంత్రులు తుమ్మల, ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ టౌన్, మే 25( ప్రజా జ్యోతి):కోదాడ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని అంగులు కొత్త టెక్నాలజీ తో కోదాడ వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేస్తామని భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ తో మార్కెట్ అభివృద్ధిపై కోదాడ చైర్ పర్సన్,పాలకవర్గ సభ్యులతో హైదరాబాదులో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నివాసంలో మంత్రి ఉత్తమ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

## విగ్రహాల ప్రతిష్టపనలో పాల్గొన్న: ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి మే 25 (ప్రజాజ్యోతి)చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో ఈదమ్మ, మాడల య్య,సీతాలమ్మా విగ్రహాల ప్రతిష్టపాన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నర్వహించారు. ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మనషిక ప్రశాంతత

# ఆరోపణలు అవాస్తవం



తల్లిదండ్రులను వదిలేసే అంత హీనుడిని కాదు
ఉన్నత స్థానంలో ఉన్న తనపై బురద చల్లేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారు
ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ తండ నుండి వచ్చిన వార్తపై డాక్టర్ దశరథ ఖండన
నా పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా
విలేకరుల సమావేశంలో డాక్టర్ దశరథ

# అంగరంగ వైభవంగా శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత కళ్యాణోత్సవం

**తుర్కపల్లి మండలం, మే 25(ప్రజా జ్యోతి)** కొండాపూర్ గ్రామంలోని శ్రీ మాత ఆశ్రమంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయ 29వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత, సర్వేశ్వర స్వామి వారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణమూర్తులను ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేదమంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు అప్పల సత్యనారాయణ శర్మ, అప్పల గోపాల శర్మ, అప్పల బావా నంద శర్మ, శ్రీ మాత ధార్మిక సేవా సమితి ధర్మకర్త తొలిచుక్క మాధవి శ్యాం కుమార్ , సింగం వెంకటేశం, కొండ్ర ముత్యాలు, సింగం శ్రీనివాస్, తూటి లచ్చయ్య, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు



# అండర్ పాసింగ్ ఏర్పాటుపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

## చిట్యాల అండర్ పాసింగ్ ఎర్పాటు కోసం కృషి చేస్తాను: ఎమ్మెల్యే వేముల

**చిట్యాల మే 25(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై నిర్మాణం జరుగుతున్న ఫ్లైఓవర్ పనుల్లో చిట్యాల పట్టణంలో అండర్ పాసింగ్ బస్టాండ్ వద్ద వనిపాకల రోడ్డు వద్ద ఇవ్వాలని కోరుతూ చిట్యాల అఖిలపక్షం నాయకులు వ్యాపారస్తులు కలిసి నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఆయన వెంటనే ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో ఫోన్ ద్వారా సమస్యను వివరించి పట్టణంలో ప్రజలకు అవసరాల దృష్టిలో పెట్టుకొని అండర్ ప్రాసెసింగ్ . ఇవ్వాలని కోరడం జరిగింది. అఖిలపక్ష బృందానికి వ్యాపారస్తులకు కాలనీ ప్రజలకు సమస్య రాకుండా ప్రజలకు అవసరాలు దృష్టిలో ఉంచుకొని బస్టాండ్,వనిపాకల రోడ్డు



దగ్గర అండర్ పాసింగ్ ఇప్పించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు. వ్యాపారస్తులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# అండర్ పాసింగ్ ఏర్పాటు కోసం కిషన్ రెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



**చిట్యాల మే 25(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా బస్టాండ్ సమీపంలో, వనిపాకల రోడ్డులో అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ కేంద్రం బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆయన సానుకూలంగా స్పందించి మెనూ వెంటనే జిఎం నాగేశ్వరావుతో చరవాణిలో మాట్లాడి ప్రజల సౌకర్యార్థం అండర్ పాసింగ్ ఏర్పాటు చేయాలని అప్పటివరకు ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలుపుదల చేసి సమస్యను పరిష్కరించాలని ఆయనకు వివరించడం జరిగింది. సమస్య పరిష్కరించేందుకు తప్పక కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,బీజేపీ రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి,బిజెపి నాయకులు కందాటి చంద్రారెడ్డి,ముక్కామల పరమేష్,ఘటోజు నరేంద్ర చారి,అఖిలపక్ష నాయకులు ప్రజలు ఆగు అశోక్ గంజి శ్రీరామ్ కే వెంకన్న గడ్డం గోవర్ధన్ జిల్లా విజయ్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**హాలియా,మే26(ప్రజా జ్యోతి) :** గిరిజనులకు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరుగుతున్న టి ఆర్ టి ఎస్ శిక్షణ తరగతుల ముగింపు సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రైతుల సంక్షేమం భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చిన భూభారతి శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు అందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టుగా తిరుమలగిరి సాగర్ ఎంచుకొని ప్రభుత్వ కాందీ శీకులు,ఫారెస్ట్ భూముల పట్టాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఎం సి కోటిరెడ్డి మాట్లాడుతూ 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని గిరిజన తండాలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించాలన్నారు. గిరిజనుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్,రమాత్ శంకర్ నాయక్, లాల్ సింగ్ నాయక్, రమావత్ లలితా బాయ్,జవహర్ నాయక్, ఆంగోతు వెంకన్న నాయక్, చంద్రుడు నాయక్,రాగ్యా నాయక్, శ్రీను నాయక్,సురేష్,భాస్కర్ నాయక్,అశోక్ నాయక్,లాలూ నాయక్,రమేష్ నాయక్,రాజు నాయక్,సురేష్ నాయక్,రాజ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తుర్కపల్లి మండలం, మే 25(ప్రజా జ్యోతి)** ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన మర్యాల నరేష్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి అన్నం కుటుంబ సభ్యులు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు . ఈ కార్యక్రమంలో అన్నం కిషన్ రెడ్డి, అన్నం మహిపాల్ రెడ్డి, అన్నం ఇంద్రారెడ్డి, దయాకర్ రెడ్డి, బాల్రెడ్డి, అన్నం పుష్పమ్మ ,అన్నం తరుణ్, అన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్టపనలో పాల్గొన్న: ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి మే 25 (ప్రజాజ్యోతి)** చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో ఈదమ్మ,మాడలయ్య,సీతాలమ్మా విగ్రహాల ప్రతిష్టపాన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నర్వహించారు. ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మనషిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరు దైవచింతనతో ఉండాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్,తక్కళ్లపల్లి మాజీ సర్పంచి గుండ్లపల్లి అనిత నర్సింహా రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పనిచేసిన వ్యక్తి శ్రీవేణి: చెరుపల్లి



**చిట్యాల మే 25(ప్రజా జ్యోతి)** కష్టజీవుల పక్షాన నిలబడి పోరాడేది కమ్యూనిస్టు లేనని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగిన సిపిఎం సభ్యురాలు, ఐద్వా పట్టణ మాజీ అధ్యక్షురాలు కొంపెల్లి శ్రీవేణి సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పని చేసిన శ్రీ వేణి, తండ్రి గజం పాండురంగయ్య కూడా సిపిఎం నాయకుడిగా పుట్టపాక మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా శ్రీ వేణి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన జోహార్లు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట కృష్ణ, చింతపల్లి కృష్ణయ్య, ఆమె కొంపెల్లి రమేష్, కుమారులు అచ్యుత్, అక్షయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా చింతిరాల రవి

### సిపిఐ మండల మహాసభలో మండల కౌన్సిల్, కార్యవర్గం ఎన్నిక



**చింతలపాలెం మే 25 (ప్రజా జ్యోతి) :** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల సిపిఐ కార్యదర్శిగా చింతిరాల రవి మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో జరిగిన శనివారం సిపిఐ మండల మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మూడోసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. మహా సభలో కొత్త మండల కౌన్సిల్‌కు 13 మంది సభ్యులు, కార్యవర్గానికి ఏడుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చింతిరాల రవి మళ్లీ కార్యదర్శిగా ఎన్నికవడంపై సిపిఐ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

# కోదాడ మార్కెట్ సర్వతోముఖ అభివృద్ధికి కృషి

- మార్కెట్ అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తా
- పశువుల సంతకు ప్రత్యేక స్థలం కేటాయిస్తా
- మంత్రులు తుమ్మల,ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి





**కోదాడ టౌన్, మే 25( ప్రజా జ్యోతి):**కోదాడ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని అంగులు కొత్త టెక్నాలజీ తో కోదాడ వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి చేస్తామని భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ తో మార్కెట్ అభివృద్ధిపై కోదాడ చైర్ పర్సన్,పాలకవర్గ సభ్యులతో హైదరాబాదులో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నివాసంలో మంత్రి ఉత్తమ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మరొక చోట అనువైన ప్రాంతంలో ప్రత్యేకంగా పశువుల సంత ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని మంత్రులు తెలిపారు. మార్కెట్ అభివృద్ధి తో పాటు రైతులకు పొలాలకు వెళ్లే దారులుకు మట్టి రోడ్లు మంజూరు చేయాలని పొలాలకు రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలానికి ఒక గోదమ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మంత్రులను ఎమ్మెల్యేను చైర్ పర్సన్ పాలకవర్గ సభ్యులు కోరారు. రైతుల సమస్యల పరిష్కారాన్ని మంత్రులు ఎమ్మెల్యే కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్,వేస్ చైర్మన్ బషీర్,జిల్లా మార్కెటింగ్ అధికారి శర్మ, సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ రాహుల్,సభ్యులు సిహెచ్ సూర్యం,వెంకట్ రెడ్డి,వీరబాబు,మణెమ్మ,వెంకటేశ్వర్లు,శ్రీను,వేణు,శ్రీనువాసు తదితరులు ఉన్నారు.

# 107 సంవత్సరాల వృద్ధురాలు మృతి



**కోదాడ టౌన్, మే 25 ( ప్రజా జ్యోతి):** కోదాడ,107 సంవత్సరాల వృద్ధురాలు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని 4వ వార్డ్ లో చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం షేక్ మీరాంబి భర్త ఖాసింసాబ్ 107 సంవత్సరాల షేక్ మీరాంబి తన జీవితంలో కొడుకులను,కూతుర్లను,కొడుకుల పిల్లలు,కూతుర్ల పిల్లలు అయినా మనవాళ్లు,మనవరాలు,ముది మన వళ్ళు ముది మనవరాలను చూసి ఈరోజు అనగా ఆదివారం వృద్ధాప్యంతో తమ్మరలో నీ తన నివాసం లో మృతి చెందింది. నేటికీ హాస్పిటల్ పోవడం తెలియదని బంధువులు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు,గురువులు



**చిట్యాల మే 25(ప్రజా జ్యోతి)**చిట్యాల మండలం లయోలా హైస్కూల్ 2007-08 పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని న్యూ వివేరా హెూటల్లో నిర్వహించారు విద్యార్థులు అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు తమకు విద్యను బోధించిన గురువులకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో సుందర్, సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఫరీద్, అశోక్, విద్యార్థులు కరుణాకర్ ,రాజ శేఖర్ రెడ్డి ,సామ్రాట్, గోపాల్ రెడ్డి, బొమ్మ గోని మధు, శ్వేత, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజానాట్యమండలి వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహణ

## - పార్టీ పథకాన్ని ఎగరవేస్తున్న చెక్క వెంకటేష్

**ఆలేరు, మే 25(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజానాట్యమండలి 82వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఆలేరు సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అనేక ప్రజాపోరాటాల్లో పాల్గొన్న ప్రజానాట్యమండలి, ప్రజల కోసం పాటలు పాడుతూ, వారి సమస్యలకు నాటకాల రూపంలో స్పందనగా నిలిచిందని తెలిపారు. భూమికోసం, భుక్తికోసం, తెలంగాణ విముక్తికోసం ప్రజానాట్యం పాటలు పాడి ఉద్యమాలను ముందుకు నడిపిందన్నారు. ప్రజానాట్యం కళ కోసం కాకుండా, కల ప్రజల కోసమనే ఉద్దేశంతో స్థాపించబడిందని చెబుతూ, ముంబై, కలకత్తా వంటి ప్రదేశాల్లో ప్రారంభమై దేశవ్యాప్తంగా



ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజయ్ హేమలత, అంజమ్మ, సుగుణమ్మ, వసంత, మణమ్మ, లక్ష్మి, కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గురువులను సత్కరించిన పూర్వ విద్యార్థులు




**దామరచర్ల, మే 25,( ప్రజాజ్యోతి ):** దామరచర్ల మండలం లోని వాడపల్లి జడ్పీ హైస్కూల్లో ఆదివారం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. 2017-2018 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన విద్యార్థులు 7 సంవత్సరాల తర్వాత వారికి విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, రాధిక మాట్లాడుతూ నేడు మీరంతా సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని విద్యార్థులు మంచి మార్గంలో నడిచినప్పుడే గురువులకు గర్వకారణం అని అన్నారు. విద్యార్థుల ద్వారా నే గురువులకు గుర్తింపు వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు ఆడెపు శాంతకుమారి, సరోజ, కర్నాటి రాంరెడ్డి భైరం శేఖర్, రజబలి, నాగలక్ష్మి,పూర్వ విద్యార్థులు దుర్గా రావు, త్రివేణి, మధుమతి, శ్రీనివాస్, దినేష్, నితిన్,నాగ సైదులు, నరేష్, స్వప్న, పావని, సమీనా, బడేసాబ్, సాజీదా, కిరణ్,అంజలి, శ్రావణ్, రామలింగం, నవీన్,వేణు, ఉమ, శివ నాగ లక్ష్మి నరేష్, శివరామకృష్ణ, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


# తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ధీరావత్ శ్రీను నాయక్ ఎన్నిక




**మిర్యాలగూడ, మే 25,( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా దామరచర్ల మండలం మంగళ్ దుబ్బ తండాకు చెందిన ధీరవత్ శ్రీను నాయక్ ను నియమిస్తూ ఆదివారం ఆ సంఘం వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భం గా ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు గిరిజన సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలు నిర్వహిస్తూ సంఘం బలోపేతం కొరకు కృషి చేస్తానన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై పోరాటం కొనసాగుతుందన్నారు. బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను జాతీయ భాష గుర్తించాలని, తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. గిరిజన గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం దిశగా ఈ ప్రభుత్వం ముందుకు సాగాలన్నారు. తన ఎన్నుకకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ధీరావత్ రవి నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,ఆంగోతు వెంకన్న నాయక్, జవహర్ నాయక్ రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కొల్లూరులో గ్యాదపాక శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి

## శ్రీను కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న జనగాం ఉపేందర్ రెడ్డి



**ఆలేరు, మే 25(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాదపాక శ్రీను ఇటీవల మృతి చెందగా విషయం తెలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జన గాం ఉపేందర్ రెడ్డి గారు ఆదివారం మృతుడి కుటుంబాన్ని వ్యక్తిగతంగా పరామర్శి ంచారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తూ పార్టీ తరఫున వారి కుటు ంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ రంగయ్య, గ్యాదపాక కిష్టయ్య, అచ్చిని బిక్షపతి, గ్యాదపాక యాదగిరి, గాజుల కర్ణాకర్, గ్యాదపాక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో భాగంగా సమస్యలపై పర్యటించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి,మే 25 (ప్రజాజ్యోతి)**భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పట్టణంలో ని,పలు వార్డులలో పట్టణంలో పర్యటించి కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి సమస్యలు తెలుసు కున్నారు,ప్రిన్స్ కార్నర్ వద్ద డ్రైనేజిని పరిశీలించారు. అదే విధంగా జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద గుంతలమయంగా మయంలో గా మారిన రోడ్డును మరియు హన్మాపూర్ బ్రిడ్జి రోడ్డును పరిశీలించి,తక్షనమే మరమ్మత్తు చేయిస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి పట్టణం కూడళ్లలో లైట్లు లేకపోవడంతో లైట్లు ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు. అలాగే భువనగిరిని పట్టణాన్ని అన్ని విధాలుగా అభి వృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసు కొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతం శెట్టి వెంక టేష్వర్లు,పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ మాజీ కౌన్సిలర్ లయీఖ్ అహ్మద్ యు వజననాయకులు కాకునూరి,మహేందర్, సురుపంగ చందు, తదితరులు పాల్గొన్నారు

## పాలిటెక్నిక్ ఫలితాలలో మెరిసిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు




**కొండమల్లేపల్లి, మే 25,(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ కొండమల్లేపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాలిటెక్నిక్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభా కనబ రిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేయడం జరిగింది. ఈ ఫలితాలలో స్పందన 2081 ర్యాంక్, రామకృష్ణ 3265 ర్యాంక్, శ్రావణి 5112 ర్యాంక్, అజయ్ 10083, నందిని 10444 ర్యాంకులు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు గారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత మధ్యాహ్న భోజన సదుపాయం మరియు ఉచిత పుస్తకాలను , యూనిఫామ్ పంపిణీ చేస్తున్నామని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులను మరియు ఉపాధ్యాయులందరినీ అభినందించడం జరిగింది.

## వైభవంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం



**మల్లేపల్లి, మే 25,(ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి గ్రామ బొడ్రాయి (నాభిశీల) తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ వారు బందోబస్తు నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ ప్రజలకు సహకరిస్తూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిచే దిశగా సహకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ నాయక్,ట్రైనింగ్ ఎస్సై చిరంజీవి మల్లేపల్లి పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు అవాస్తవం

**తల్లిదండ్రులను వదిలేసే అంత హీనుడిని కాదు**

**ఉన్నత స్థానంలో ఉన్న తనపై బురద చల్లేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారు**

**ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ తండ నుండి వచ్చిన వార్తపై డాక్టర్ దశరథ ఖండన**

**నా పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా**

**విలేకరుల సమావేశంలో డాక్టర్ దశరథ**



**కోదాడ టౌన్, మే 25 (ప్రజా జ్యోతి):** ఉన్నత స్థానంలో ఉన్న తన పరువు ప్రతిష్టలను భంగం కలిగించేందుకు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్నారని కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ దశరథ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ ఆవరణలో ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ తండ నుండి కనికరం లేని దశరథ కరుణించు అనే శీర్షికతో ఆదివారం ఓ పత్రికలో ప్రచురితమైన వార్తను ఖండిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తావుర్య సవతి తల్లి బుజ్జమ్మ లను తాను అన్ని రకాలుగా చూసుకుంటున్నానని అన్నారు. తన బావ లకావత్ సైదా ఉన్నత స్థానంలో ఉన్న తనపై ఈర్షద్వేషాలతో తల్లిదండ్రులతో ఈ ఆరోపణలు చేయించాడు అన్నారు. నేను దుబ్బ తండాలో ఎవరి భూములు అమ్ముకోలేదని తన కష్టార్జితంతో సంపాదించిన భూమిని మాత్రమే అమ్ముకున్నానని అన్నారు. కుటుంబ సభ్యుల అభివృద్ధికి ఎంతో తోడ్పడును అందించానన్నారు. అందరూ తల్లిదండ్రుల మాదిరిగానే తన పిల్లలను చదివించడం మూలంగానే డాక్టర్లు అయ్యారని ఎవరికి అన్యాయం చేసి తాను ఉన్నత స్థాయికి ఎదగలేదన్నారు. ప్రస్తుతం తన తండ్రితో ఆరోపణలు చేయించిన తన పిన్ని బుజ్జమ్మ సొంత తల్లి కాదని అయినా నేను ఏనాడు సవతి తల్లి ఉద్దేశంతో చూడలేదని కన్న తల్లిగానే భావించానని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యంలోనే తల్లిని కోల్పోయిన నేను గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుకొని అనేక కష్టాలు పడి డాక్టర్ కోర్సు పూర్తి చేసి నేడు ఈ ఉన్నత స్థాయికి ఎదిగానని అయినప్పటికీ తల్లిదండ్రులు అంటే గౌరవమే అని ఇప్పటికైనా తన తల్లిదండ్రులు వస్తే వారి సంరక్షణ బాధ్యతగా భావించి చూసుకుంటానన్నారు. సమాజంలో నన్ను ద్రోహిగా చిత్రీకరించే విధంగా ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా అన్నారు. వాస్తవాలపై దుబ్బ తండాలో సైతం విచారణకు సిద్ధమేనని వెల్లడించారు.

## కోదాడలో మిట్ట కోలా సతీష్ యూనిఫామ్స్ షోరూం ప్రారంభం

**నాణ్యతతోనే వ్యాపారానికి వన్నె**

**నాణ్యమైన దుస్తులు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందాలి**

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు**



**కోదాడ టౌన్, మే 25 (ప్రజా జ్యోతి):** వినియోగదారులకు నాణ్యమైన దుస్తులు విక్రయించి వారి మన్ననలు పొందాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. కోదాడ పట్టణం ఖమ్మం క్రాస్ రోడ్ లో గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం పక్కన కొత్త పోస్ట్ ఆఫీస్ ఎదురుగ నూతనంగా ఏర్పాటు చేసిన మిట్టకోల సతీష్ యూనిఫామ్స్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ పట్టణంలోనే అన్ని ప్రవేట్ పాఠశాల ల విద్యార్థులు అందరికీ అందుబాటులో ఉండేలా నాణ్యమైన వస్త్రాలతో ఏర్పాటుచేసినందుకు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. నమ్మకంతో, నాణ్యమైన సేవలందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు మిట్టకోల సతీష్ కుమార్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామార్తపు మురళి, నియోజకవర్గ అధ్యక్షులు కొంగర నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు నక్క చంద్రం, మేన వెంకన్న, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయమైన ఇంద్రియాల - రేవణపల్లి రోడ్డు



**- ఇంద్రియాల గ్రామస్తుల నిరసన**

**భూదాన్ పోచంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి)** మండలంలోని ఇంద్రియాల గ్రామం నుండి రేవణ్ పల్లి గ్రామానికి వెళ్లే వరకు రోడ్డు గుంతలమయం కావడంతో ధాన్యం లారీలు వివిధ రకాల వాహనాలకు ఆటంకం కలగడం అలాగే ప్రయాణికులు చాలా ఇబ్బందికి గురవుతున్నారు. ఈ సందర్భంగా ఇంద్రియాల గ్రామ ప్రజలు రోడ్డుపై నిలచొని నిరసన వ్యక్తం చేశారు. వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని నినదించారు. ఈ కార్యక్రమములో మాజి సర్పంచ్ బండి కృష్ణ మాజి ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి మాజి డైరెక్టర్ నోముల మాధవ రెడ్డి మాజి ఎంపీటీసీ మొగిలిపాక సంతోష్ బిఆరెస్ నాయకులు పెద్దిరెడ్డి యాదగిరి గరిసె జంగయ్య ఎర్ర చిన్న శంకరయ్య బిజెపి జిల్లా నాయకులు చింతల రామకృష్ణ ఎర్ర కంట్లం ఎర్ర విక్రమ్ మొగిలిపాక శ్రీనివాస్ కుమ్మరి బుచ్చిబాబు బోయిని కనుకయ్య పెద్దిరెడ్డి చంద్రయ్య మల్లేపల్లి బానుప్రకాష్ పెద్దిరెడ్డి పవన్ గరిసె మురళి తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆత్మగౌరవాన్ని ట్రంప్ ముందు తాకట్టు పెట్టిన మోడీ

### పి.ఓ.డబ్ల్యూ. జాతీయ నాయకురాలు సంధ్య

### మాట్లాడుతున్న సంధ్య

### సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు



**ఆలేరు, మే25(ప్రజా జ్యోతి):** భారతదేశ ఆత్మగౌరవాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు తాకట్టు పెట్టాడని నరేంద్ర మోడీపై పి.ఓ.డబ్ల్యూ (ప్రగతిశీల మహిళా సంఘం) జాతీయ నాయకురాలు వి. సంధ్య తీవ్రంగా విమర్శలు చేశారు. పహల్గాం ఘటనలో భద్రతా వైఫల్యం, ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ కగార్ వంటి అంశాలపై సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆలేరు కె. బి. ఆర్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా సదస్సు జరిగింది. ఈ సభకు జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సంధ్య మాట్లాడుతూ యుద్ధం వల్ల ప్రజలకు ఏమీ లాభం లేకుండా పాలకవర్గాల ప్రయోజనాలకే పని చేస్తుందని, అయినా బీజేపీ ప్రభుత్వం వినిపించుకోకుండా శాంతి వాదులపై దేశద్రోహులుగా ముద్ర వేయడం ఘోరమని ఆమె ఆరోపించారు. పహల్గాం ఘటనలో కేంద్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం, దాని తర్వాత ప్రజల్లో వ్యతిరేకత పెరగకుండ వాస్తవాలను దాచడానికి యుద్ధాన్ని తెరపైకి తేవడం బీజేపీ కుట్రగా అభివర్ణించారు. అనంతరం ట్రంప్ యుద్ధం ఆపినట్లు ప్రకటించడంపై మోడీ మౌనం భారతదేశ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినట్లేనని విమర్శించారు. బీజేపీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్‌ను ఉగ్రవాద నేరస్తురాలిగా కోర్టు శిక్షిస్తున్న సమయంలోనే పార్టీ తరఫున టికెట్ ఇచ్చి గెలిపించడాన్ని బీజేపీ ద్వంద్వవిధానంగా విమర్శించారు. యుద్ధం పేరుతో బీహార్ ఎన్నికల ప్రయోజనాలను లబ్ధి చేసుకోవడం ఈ పార్టీ ధోరణిగా ఆరోపించారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న నరమేధానికి బీజేపీ విధానాలు కారణమని, కార్పొరేట్లకు మద్దతుగా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. సీపీఐ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శులు గోద శ్రీరాములు, ఎం.డి. జహంగీర్ మాట్లాడుతూ దేశద్రోహులు శాసించే పరిస్థితికి కారణం కమ్యూనిస్టుల ఐక్యత లేకపోవడం, బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించకపోవడమేనని అన్నారు. సమ్మేళనంలో సైనికులపై తీవ్ర దూషణలకు పాల్పడిన బీజేపీ నేతల వ్యాఖ్యలపై నిందలు వ్యక్తం చేస్తూ, ముస్లింలు, క్రైస్తవులను దేశవాసులుగా గుర్తించకపోవడం, మధ్య భారత అడవుల్లో ఆదివాసులపై అమానుష దాడులు జరిపే ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని, మావోయిస్టులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, జిల్లా నాయకులు మామిడాల సోమయ్య, ఆర్. సీత, కల్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు, మామిడాల బాల మల్లేష్, పద్మ శశిరేఖ, మాలోత్ సుగుణ, తమ్మడి మాధవి, శికిలం కుమారస్వామి, చెక్క వెంకటేష్, దూపటి వెంకటేష్, గొట్టిపాముల శ్రీనివాస్ రాజు, వడ్డేమాన్ బాలరాజు, దార యాదగిరి, కుర్రి మార్కండేయ, కల్లెపు నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం ఫ్లై ఓవర్ వద్ద జరిగిన ఆక్సిడెంట్లో వ్యక్తి మృతి

**భువనగిరి,రూరల్ క్రైమ్ మే 25(ప్రజాజ్యోతి)** భువనగిరి రూరల్ : ఈ రోజు అనగా తేదీ 25.05.2025 రోజున హౌసింగ్ బోర్డు, భువనగిరి టౌన్ కి చెందిన బట్టు రమేష్ అనే వ్యక్తి పోలీస్ స్టేషన్ కి వచ్చి,తేదీ 15.05. 2025 న అతని బావమర్ది సంగపాకా నవీన్ తండ్రి శివయ్య,వయస్సు,31 సం.లు కులం:మాదిగ, వృత్తి:ప్రైవేట్ జాబ్ ఫ్రెండ్స్,బర్త్డే ఫంక్షన్ కి భువనగిరి కి తన పల్సర్ బైక్ నెంబర్ %యూ07ఎ%0110 పై వచ్చాడని,ఫంక్షన్ అయి పోయిన తర్వాత తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా మార్గమధ్యలో అనంతారం ఫ్లై ఓవర్ వద్దకు చేరుకోగానే తనకి ఎదురుగా వస్తున్న ఒక కార్ బేరింగ్ నెంబర్ %యూ30 జీశ%0165 గల డ్రైవరు అతి వేగంగా,అజాగ్రత్తగా వచ్చి మా బామ్మర్ది బైక్ ను ఢీకొట్టగా అతనికి మెడ,తల మరియు ఛాతీ మీద బలమైన రక్త గాయాలు అయ్యాయని, వెంటనే భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తీసుకెల్లగా డ్యూటీ డాక్టర్,మెరుగైన చికిత్స కోసం రెఫర్ చేయగా వెంటనే,గాంధీ హాస్పిటల్ కి తీసుకెళ్ళి అక్కడ మూడు రోజుల,తర్వాత కాకతీయ హాస్పిటల్ లో 4 రోజుల ట్రీట్మెంట్ తర్వాత, 23.05. 2025 రోజున నిమ్స్ హాస్పిటల్,పంజగుట్ట కి తీసుకెల్లగా,అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం 25.05. 2025 ఉదయం 06:17 గంటల సమయంలో మరనించినాడనే ఫిర్యాదు మేరకు,భువనగిరి రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ హెచ్ ఓ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


# తుర్క కాశ కార్మికులకు ప్రత్యేక కార్పొరేషన్ కావాలి

**-కాంగ్రెస్ గెలుపు లో తుర్క కాశ కార్మికుల కృషి**

**- టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం**

**- తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె బడే సాబ్**

**సంస్థాన్ నారాయణపురం, మే 25, (ప్రజాజ్యోతి) :** అత్యంత దుర్భర జీవితం కొనసాగిస్తున్న తుర్క, కాశ కార్మికుల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని తుర్క, కాశ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ టి పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కోరారు. ఆదివారం హైదరాబాదులో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కలిసి వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపు లో తుర్క కాష కార్మికుల సహకారం ఉందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్ద తుగా నిలిచారని వివరించారు. అత్యంత బీదరికంలో ఉన్న తుర్క, కాశ కార్మికులు నిత్యం ఎండలలో బండలు కొడుతూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కడు పేదరికంలో జీవిస్తూ తమ కుటుంబాలను పోషించుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు. బ్రతుకు జీవనంలో నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. పేదరికంలో ఉన్న దుర్గ కాషా కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. రానున్న శాసనసభ మండలి సమావేశాలలో తుర్క, కాషా కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ జానీ, సయ్యద్ ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నెకంటి వెంకటేశ్వరాచారిని (లీడర్స్ అవార్డు) తో ఘనంగా సన్మానించిన రాష్ట్ర విశ్వకర్మ నాలెడ్జి సెంటర్

**రామన్నపేట మే 25 ప్రజా జ్యోతి.** అనతి కాలములోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో రాజకీయాలలో విశ్వకర్మల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు కలిగిన విశ్వకర్మలని గుర్తించి హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోనీ సన్మాన కార్యక్రమంలో విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి చారి ఇప్పటికీ 14 రాష్ట్రాలలో 410 మందిని విశ్వకర్మ లీడర్స్ ని గుర్తించి అందులో మన రామన్నపేటకు చెందిన విశ్వకర్మ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ కన్నెకంటి వెంకటేశ్వరాచారిని సెలక్షన్ చేసి ప్రస్తుత ఏసిపి కిరణ్ కుమార్ చారి హైదరాబాదు మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు అన్ని రంగాలలో విశ్వకర్మలు ముందుండాలని రాబోవు స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామం నుండి విశ్వకర్మల ప్రాతినిధ్యం ఉండాలని విశ్వకర్మ కార్పొరేషన్ సాధించుకోవాలని కోరారు.



# బడిబాటను జూన్ 9 కి వాయిదా వేయాలి

**- తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్**

**మిర్యాలగూడ,మే 25, ( ప్రజా జ్యోతి ):** వచ్చే విద్యాసంవత్సరం కోసం జూన్ 6 వ తేదీ నుంచి నిర్వహించనున్న బడిబాట కార్యక్రమాన్ని జూన్ 7న బక్రీద్ పండుగ దృష్టిలో ఉంచుకొని జూన్ 9 కి వాయిదా వేయాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టిఎస్పిటిఎ) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ, ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ రోహిత్ నాయక్, అసోసియేట్ అధ్యక్షురాలు ఆర్ మంగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ అధికారులు రాష్ట్ర ప్రజల సంస్కృతి సాంప్రదాయాలను ఏకపక్షంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇది అత్యంత బాధాకరం దురదృష్టకరమైన విషయమని వారు పేర్కొన్నారు. అధికారుల తప్పుడు వైఖరిపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని కార్యక్రమాన్ని వాయిదా వేయుటకు ఆదేశాలు జారీ చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# స్మశాన వాటిక లేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు

**అధికారుల, నాయకుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించని ప్రభుత్వం**



**చండూరు మే 25 (ప్రజాజ్యోతి):** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు (లకినేనిగూడెం) లో స్మశాన వాటిక లేక చాలా సంవత్సరాల నుండి తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఎవరు మరణించిన స్మశాన వాటిక లేకపోవడం వల్ల తాతాల్కలికమైన రోడ్డు పక్కన, సొంతంగా భూములు ఉన్నవారు తమ తమ భూములలో దహన సంస్కార కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నారు. ప్రతి సందర్భంలో ఈ విధంగానే ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇట్టి విషయంపై అనేకసార్లు అధికారులకు వినతి పత్రాలు అందించిన స్పందించలేదు. ఇకపై అయినా ఇట్టి విషయాన్ని పరిష్కరించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

# టిడిపి మండల అధ్యక్షునిగా అవ్వారి సుబ్బారావు

**ప్రధాన కార్యదర్శిగా కాటేపల్లి వెంకటేశం**





**సంస్థాన్ నారాయణపురం, మే 25, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షునిగా అవ్వారి సుబ్బారావు ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన మండల సమావేశంలో అధ్యక్షునిగా అవ్వారి సుబ్బారావు, ఉపాధ్యక్షునిగా మైళా గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కాటేపల్లి వెంకటేశం, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ముత్యాల నరసింహ, దుబ్బాక స్వామి, బొడ్డుపల్లి అంజయ్య, పందుల సత్తయ్య, సరిపల్లి శంకరయ్య, మెగావత్ శివ, కోశాధికారిగా మంగా నరసింహ లు ఎన్నికయ్యారు. సమావేశంలో సీనియర్ నాయకులు గుమ్మడి అంజిరెడ్డి శ్రీపతి రామ్ రెడ్డి కొలను వేణుగోపాల్ రెడ్డి కుందారం యాదయ్యలు పాల్గొనగా, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నీళ్ల జంగయ్య, ముత్యాల బిక్షపతి, దుబ్బాక స్వామి, భగవంతుయ్య, ఎర్ర మహేష్ ,వావిళ్ళ శ్రీధర్, మేకల వెంకటేశం, వీడం వెంకటేశం, అనుముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు

**వ్యక్తికి తీవ్రగాయాలు**



**గరిడేపల్లి,మే 25(ప్రజా జ్యోతి):** ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రమైన గుండాలమ్మ గుడి సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి గ్రామానికి చెందిన ప్రధాని వెంకన్న తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ యూటర్న్ తీసుకుంటుండగా హుజూర్ నగర్ నుంచి నేరేడుచర్ల వస్తున్న కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టగా రెండు కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. అంబులెన్స్ లో హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంకన్న కుమార్తె పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మాన్ కి బాత్ కార్యక్రమంలో పాల్గొన్న మండల బిజెపి నాయకులు





**చండూరు మే 25 (ప్రజా జ్యోతి):** ఆదివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 122 వ మాన్ కి బాత్ కార్యక్రమం చండూరు మున్సిపాలిటీలోని 223,229 వ బూతులో వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, ప్రధాన కార్యదర్శిలు భూతరాజు స్వామి, సోమశంకర్, సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్ పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, కోశాధికారి మంచుకొండ సాగర్, కార్యవర్గ సభ్యులు వీరమల్ల రామ్ శెట్టి, మర్రి నరేష్ ,బూత్ అధ్యక్షులు తోకల రవీందర్, బోయపల్లి కిరణ్, నకరికంటి శ్రీను వీక్షించడం జరిగింది.

# బాలుడు అదృశ్యం



**మిర్యాలగూడ, మే 25,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం బి. అన్నారం గ్రామానికి చెందిన 15 సంవ త్సరాల బాలుడు వట్టెపు జగదీష్ అదృశ్యమైనట్లు తల్లి బంగారమ్మ మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 23న బంధువుల పెళ్ళికి మిర్యాలగూడ వచ్చిన బాలుడు పెళ్లి కార్యక్రమాలు పూర్తయిన తర్వాత సాయంత్రం ఐదు గంటల నుండి కనపడకుండా అదృష్టమైనట్టు తెలిపారు. బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# రాజ్యాంగాన్ని లౌకిక వాద ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 25(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగాన్ని లౌకిక వాద ప్రజాస్వామాన్ని కాపాడుకుందాం అని అందించిన హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందరికీ అందని ద్రాక్షగా పాలకులు చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మ బిక్షం భవనంలో సూర్యాపేట పట్టణ కమిటీ నాలుగో మహాసభ బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలు, దళితులు, బహుజనులు నేటికి రాజ్యంగా హక్కులు అందటం లేదని ఆవేదన వెలవచ్చారు. స్వేచ్ఛగా భావాలను వెలిబుచ్చితే అర్బన్ నక్సలైట్లు, దేశ ద్రోహి అంటున్నారని, ప్రభుత్వం దేశ ప్రజలతో ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోయి తీవ్ర అలజడలు, పోరాటాలు నెలకొంటున్నయని అన్నారు. పహల్గమ్ ఉగ్రవాద దాడిలో మృతి చెందిన అమాయక పౌరులు ఉసురు తీసిన పాకిస్తాన్ ఉగ్రవాదులను ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాదాన్ని మట్టి పెట్టడాన్ని సిపిఐ హర్షిస్తుందని కానీ భారత్ అంతరంగా విషయాలలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోకం చేసుకోవడానికి తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూజూన్ 8వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా మహాసభలో నిర్వహిస్తున్నామని ఆగస్టు 19 నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్ లో పార్టీ రాష్ట్ర మహాసభలు అలాగే పంజాబ్ రాజధాని చండీగర్లో జాతీయ మహాసభలు జరుగుతాయి అని తెలిపారు. రాష్ట్ర సమితి సభ్యులు కేవిఎల్ మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం మావోయిస్టు నేతలను ఎన్కౌంటర్ల పేరుతో చంపుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ ప్రభుత్వంతో శాంతి చర్చలు జరుపుతామని ఆయుధాలను పక్కనపెట్టి కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత నక్సలైట్ల ఏరివేత కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టడం హేయమైన చర్య ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ప్రకటించారు 22 మంది కౌన్సిల్ సభ్యులు, 14 మంది కార్యవర్గ సభ్యుల్ని ప్రకటించారు రెండోసారి పట్టణ కార్యదర్శిగా బూర వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, రాష్ట్ర నాయకులు బొమ్మగాని నాగభూషణం, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు దంతాల రాంబాబు, దొరపల్లి శంకర్, చివేముల మండల కార్యదర్శి ఖమ్మం పాటి రాము, గూగులోతు రాజారాం, రేగటి లింగయ్య, ఖమ్మం పాటి అంతయ్య, నిమ్మల ప్రభాకర్, పెంద్ర కృష్ణ, దీకొండ శీను, బూర సైదులు ఎండి పాషా,ఎడెల్లి శ్రీకాంత్,ఎన్ సి సైదులు, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, తాళ్ల సైదులు, వాడపల్లి వెంకన్న, వాడపల్లి గోపి, పెన్డ్రా నవీన్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# కొనలేం.. కట్టలేం..!

**-దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న సిమెంట్**

**-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ధరల సెగ**

**-పెరిగిన ఇనుము, ఇసుక, ఐరన్ ధరలు**

**-సామాన్యులకు భారంగా మారిన వైనం**

**-ఆందోళనలో లబ్ధిదారులు**

**-ప్రభుత్వం చొరవ చూపాలని వేడుకోలు**




**నిడమనూరు,మే25(ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులు ఓ పక్క సంతోషంగా ఉన్నా.. మరో పక్క పెరిగిన ధరలతో ఆందోళన చెందుతున్నారు. సిమెంట్, ఇసుక, ఐరన్ ధరలు అమాంతం పెరగడంతో సామాన్యులపై అదనపు భారం పడుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నియోజకవర్గాలకు ఇళ్లు మంజూరు చేయగా.. ఇంటి నిర్మాణాలు ప్రారంభించేందుకు పనులు చేపట్టారు. అయితే ధరలు వింటేనే ఇల్లు కట్టాలా.. వద్దా అనే సందిగ్ధం లో కొట్టుమిట్టాడుతున్నారు. ఒక్కనెలలోనే సిమెంట్ కు దాదాపు రూ. 70 నుంచి రూ. 80 వం-కు పెరగడం గమనార్హం.

**-లబ్ధిదారుల ఆందోళన..**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రభుత్వం సూచించిన విధంగా నిర్మించాలంటే కనీసం 350 సిమెంట్ బస్తాలు అవసరం ఉంటుంది. అదే గృహ యజమానులు పిల్లర్లతో నిర్మించాలంటే కనీసం 550 బస్తాలు అవసరం పడుతుంది. గత నెలతో పోలిస్తే సిమెంట్ కు దాదాపు రూ. 70 నుంచి రూ. 80 వరకు ధర పెరిగింది. అంటే రూ. 320 ఉండాల్సి బస్తా ప్రస్తుతం రూ. 395 వరకు చేరింది. ఓ కంపెనీ రూ. 220 నుంచి రూ. 270 వరకు పెంచగా.. చాలా కంపెనీలు దాదాపు రూ. 80 వరకు పెంచేశారు. ఒక్క సిమెంట్ వలనే లబ్దిదారులకు రూ. 10 వేల వరకు అదనపు భారం పడుతోంది. ఇక ఇసుక అధికారులు దాడులు చేస్తున్నారనే నెపంతో రేటును అమాంతం పెంచేశారు. ట్రాక్టర్ ఇసుక రూ. 4 వేల నుంచి రూ. 5 వేల వరకు వసూలు చేస్తున్నారు. అయినా చేసేదేమీ లేక లబ్దిదారులు కొనుగోలు చేస్తున్నారు. ఐరన్ గత నెలకు ఇప్పటికి దాదాపు టన్నుకు రూ. 8 వేల వరకు పెరిగింది. ఇలా ధరలు పెరగడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.

**-ధరలు తగ్గించాలి..సయ్యద్ , లబ్ధిదారుడు, రేగులగడ్డ**

ప్రభుత్వం మాకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసింది. చాలా సంతోషంగా ఉన్నాం. కాగా సిమెంట్, ఇసుక ధరలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుని ఆదుకోవాలి. తమపై భారం పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలి.



**-సబ్సిడీపై అందించాలి..గుండె బోయిన వెంకటమ్మ, రాజన్న గూడెం**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్, ఇసుక, ఇనుమును సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లబ్దిదారులపై అదనపు భారం పడకుండా మెటీరియళ్లను ప్రభుత్వమే అందిస్తే బాగుంటుంది. మా బాధలను కూడా గుర్తించాలి.

**- అదనపు భారం.. షేక్ హిమాంబి, రాజన్నగూడెం**

ధరలపై నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి. సామాన్యులకు ఇళ్లను మంజూరు చేయడంతో పాటు మెటీ రియల్ పై కూడా ప్రత్యేక దృష్టి సారించాలి లబ్ధిదారుల ఇబ్బందులను గుర్తిస్తే రుణపడి ఉంటారు.